ఎల్లారెడ్డిపల్లిలోన ర్సరీప నులనుప రిశీలిస్తున్నఎం పీడీవో జయరాం

మొక్కల పెంపకం పనులు ప్రారంభించాలి

కోయిలకొండ, డిసెంబర్ 20 : నర్స రీల్లో మొక్కల కోసం విత్తునాటే పనులు వెంటనే ప్రారంభించాలని ఎంపీడీవో జయరాం సూచించారు. బుధవారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, సంగనోని పల్లి, హనుమాన్‌గడ్డ తండాలోని నర్సరీల పనులను పరిశీలించారు. హరితహారం కార్యక్రమంలో నర్సరీల్లో మొక్కల పెంపకం కోసం విత్తునాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి విద్యా ర్థుల హాజరుశాతం పెంచాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎంపీవో నసీర్‌అ హ్మద్, ఏపీవో నర్సయ్య పాల్గొన్నారు.

పారదర్శకంగా విచారణ చేపట్టాలి

• డీఎస్పీ సత్యనారాయణ

నారాయణపేట, డిసెంబర్ 20: ప్రతి కేసును పారదర్శకంగా విచారణ చేపట్టా లని డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని డీఎస్పీ కార్యా లయంలో మక్తల్, మరికల్ సర్కిల్ పరిధి లోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి పెండింగ్ కేసుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ కేసు నమో దు నుంచి చార్జీషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకశంగా పరిశోధన చేయాలన్నారు. కేసుల్లో శిక్షల శాతం పెంచాలన్నారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరగా పూర్తి చేసి 60 రోజుల్లో చార్జీషీట్ దాఖలు చేయాలని, కేసుల ఛేద నలో అత్యాధునిక పరిజ్ఞానాన్ని వినియో గించాలన్నారు. వర్టికల్ అధికారులు, సిబ్బందికి తరచుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, వారి పనితనాన్ని మరింతగా మెరుగుపరచాలన్నారు. రాత్రివేళల్లో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు నిర్మూలించాలన్నారు. అధికారు లు, సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకమై సామాజిక అంశాలపై అవగా హన కల్పించాలన్నారు. సమావేశంలో సీఐలు రాంలాల్, రాజేందర్, ఎస్సైలు హరిప్రసాద్‌రెడ్డి, కుర్మయ్య, విజయ్‌భా స్కర్, మల్లేశ్, ఆచారి పాల్గొన్నారు.

ఆర్థిక విధానాలపై అవగాహన కల్పించాలి

• మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

వార్షిక రుణ ప్రణాళికపో స్టర్లను విడుదల చేస్తున్నకలె క్టర్‌ర వినాయక్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 20 : అధిక వడ్డీలకు ప్రజలు అప్పులు చేసి ఇబ్బందులు ఎదుర్కోకుండా బ్యాంక్ అధికారులు ఆర్థిక విధానాలపై అవగాహన కల్పించాల్సిన అవస రముందని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినా యక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బ్యాంక్ అధికారులతో 2023-24 వార్షిక ప్రణాళిక అమల్లో భాగం గా సెప్టెంబర్ చివరి నాటికి సాధించిన లక్ష్యా లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రాధాన్యత రంగానికి అధికంగా రుణాలు ఇచ్చేందుకు దృష్టి సారించాలన్నారు. అధిక వడ్డీకి అప్పు తీసుకుంటే కలిగే నష్టాలను గురించి తెలియజేయాలన్నారు. పట్టణ ప్రాం తాల్లో ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను నిర్వహిం చాలని పేర్కొన్నారు. రుణమాఫీ పొందిన రైతు ల వివరాలను సమర్పించాలని ఆదేశించారు. 2023-24 వార్షిక రుణ ప్రణాళికలో వ్యవ సాయ పంట రుణాల కింద రూ.3,162.45 కోట్ల లక్ష్యానికి గానూ రూ.1,453.82 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ కాల పరిమితి రుణాల కింద రూ.601.64 కోట్లకు గానూ రూ. 638.17 కోట్ల రుణాలు ఇచ్చి 106.7 శాతం లక్ష్యాలను సాధించినట్లు కలెక్టర్‌కు ఎల్‌డీఎం భాస్కర్ వివరించారు. వ్యవసాయ రంగానికి రూ.4,333.58 కోట్ల రుణాలు ఇవ్వాలని, గత వార్షిక రుణ ప్రణాళి కలో లక్ష్యాంగా నిర్ణయించగా, సెప్టెంబర్ వర కు రూ.222.86 కోట్ల రుణాలు ఇచ్చి 51.34 శాతం లక్ష్యాలను సాధించారని తెలిపారు. ప్రాధాన్యతా రంగంలో రూ.5,143.27 కోట్ల నుగానూ రూ.2775.29కోట్లు ఇవ్వడం జరి గిందని, ప్రాధాన్యత రంగం కింద రూ.344 కోట్లకు గానూ రూ.928కోట్లు ఇచ్చి అధికంగా 269 శాతాన్ని సాధించామని ఎల్‌డీఎం వివ రించారు. 2023-24 వార్షిక రుణ ప్రణాళి కలో మొత్తం రూ.5,488.25కోట్లకు గానూ రూ.3,703.7కోట్లను ఇచ్చి 67.48శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఎల్‌డీఎం కలెక్టర్‌కు వివరించారు.

రూ.6,20,350కోట్ల రుణాలు లక్ష్యం

జిల్లా వ్యాప్తంగా 2024-25 సంవత్సరానికి సంబంధించి రూపొందించిన వనరుల ఆధారిత రుణ ప్రణాళికను కలెక్టర్ రవినా యక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గానూ వనరుల ఆధారిత రుణ ప్రణాళి కలో ప్రాధాన్యతరంగం కింద రూ.6,20,350కోట్ల రుణాల లక్ష్యంతో ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో వ్యవసాయ పంట రుణాలు, పంట ఉత్పత్తి, మార్కెటింగ్ నిర్వహణ, వ్యవసాయ కాల పరిమితి రుణాలు, వ్యవసాయ మౌలిక సదుపా యాలు, విద్య, గృహ రుణాలు వంటివి ఉన్నాయని వివరించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నాబర్డ్ డీడీఎం షణ్ముఖశర్మ, ఆర్‌బీఐ ఎల్బీవో దేవజిత్‌బారువా, లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ పలుఅంశాలను వివరించారు.

సాఫ్ట్‌బాల్ టోర్నీ పరిశీలకుడిగా నాగరాజు

నాగరాజు

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 20 : నిర్మల్‌లో నేటి నుంచి నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ టోర్నీకి పరిశీలకుడిగా జిల్లా కేంద్రానికి చెందిన వ్యాయామ ఉపా ధ్యాయుడు నాగరాజు నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేష్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు వేణుగోపాల్, నిరం జన్, జగన్‌మోహన్‌గౌడ్, రాజవర్ధన్ రెడ్డి, సాధిక్‌అలీ, రాఘువేందర్, ఉదయ్ అభినందించారు.

ఎస్సీవర్గీకరణ చేయాలి

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబ ర్ 20 : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చేసేలా చూడాలని టీఎ మ్మార్పీఎస్ నాయకులు పాపన్న, శ్రీని వాస్ బుధవారం కేం ద్ర న్యాయశాఖ మంత్రి రాందాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి పదేండ్లు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరారు.

ట్రాక్టర్ బ్యాటరీలు చోరీ

మిడ్జిల్, డిసెంబర్ 20 : మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజా మున గుర్తుతెలియని వ్యక్తులు గ్రామం లో నాలుగు ట్రాక్టర్లకు సంబంధించిన బ్యాటరీలను దొంగలించారు. రెండు, మూడు రోజులుగా వరుసగా దొంగత నాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో సీసీ కెమె రాలు ఉన్నా పనిచేయడం లేదన్నారు. మిడ్జిల్ పంచాయతీ ట్రాక్టర్, అలాగే గ్రామానికి చెందిన పరశురాం, మన్నెం, శోభన్‌రెడ్డికి చెందిన ట్రాక్టర్ల బ్యాటరీలను దొంగిలించినట్లు బాధి తులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగేశ్వర్ తెలిపారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

జడ్చర్ల టౌన్, డిసెంబర్ 20 : మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు బుధవారం నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. దాతలు మౌనిక, శ్రీకాంతాచారి సాయంతో అందించినట్లు అధ్యక్షురాలు బాలమణి తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Kuchur Village కి చెందిన Smt. Katika Lalitha D/o Laxmanji, W/o Katika Niranjan, aged 49 years, Occ: House wife, R/o H.No.2-68, Kuchur Village, Nawabpet Mandal, Mahabubnagar Dist.- **Applicant / Borrower/ Property holder** Katika Niranjan S/o Nannoji, aged 65 years, Occ: Business, R/o H.No.2-68, Kuchur Village, Nawabpet Mandal, Mahabubnagar Dist. **Co-Applicant** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY :
Residential house No.3-90/A an extent of 195 Sq.yards, ground floor RCC plinth area 634 Sq.ft., 1st floor 634 Sq.fts., situated within the limits of Kuchur Village, Nawabpet Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: Road, **West:** Others land, **North:** Road, **South:** House of G.Chinnaiah.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

లారీ క్లీనర్ మృతి

మూసాపేట, డిసెంబర్ 20 : మండలంలోని వేముల కోజెంట్ పరిశ్రమ సమీపంలో జరిగిన ప్రమాదంలో లారీ క్లీనర్ మృతిచెందిన ఘటన చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. కర్ణాటకలోని బీదర్ జిల్లా మర్కుందా గ్రామానికి చెందిన డ్రైవర్ చంద్రకాంత్, క్లీనర్ శివ(31) లారీలో మూసాపేట మండలంలోని వేముల వద్ద గ్లాస్ పరిశ్రమకు కంటైనర్ లారీలో బుధవారం ముడి సరుకు తీసుకొస్తుండగా పరిశ్రమకు వెళ్లే రోడ్డు కాకుండా తుంకి నీపూర్‌కు వెళ్లే రోడ్డుకు లారీని మలిపాడు. కొంత దూరం వెళ్లి తిరిగి లారీని పరిశ్రమ వైపు మళ్లించేందుకు క్లీనర్ కిందికి దిగి, వెనకాల లారీకి రూట్ చెబుతున్నాడు. ఆ సమయంలో పక్కనే ఉన్న విద్యుత్ వైర్‌కు క్లీనర్ శివ తగిలి కిందపడిపోయాడు. దీన్ని గమనించని డ్రైవర్, లారీని వెనక్కి తోలడంతో శివపై నుంచి వెళ్లింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.

కుస్తీ పోటీల్లో ధన్వాడ విద్యార్థుల ప్రతిభ

ధన్వాడ, డిసెంబర్ 20: రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో మండలంలోని కొండపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈనెల 18 నుంచి 20వరకు రంగారెడ్డి జిల్లా సబ్జమండి క్రీడా మైదానంలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో సందీప్ 69కిలోల విభాగంలో బంగారు పతకం, దుర్గప్రసాద్ 61 కిలోల విభా గంలో రజిత పతకం, శేషు 55 కిలోల విభాగంలో రజిత పతకం గెలుపొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థు లను ప్రిన్సిపాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సురేశ్‌రావు, నాగమణి, కోచ్ డాక్టర్ రామ్మో హన్ గౌడ్, పీటీ సుగుణకార్, కోచ్ శ్రీనివా సులు, నారాయణపేట జిల్లా రెజ్లింగ్ సం ఘం ప్రతినిధి రవికుమార్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఉన్నత లక్ష్యాలు సాధించాలి

• ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మణ్

మాట్లాడుతున్నసైకా లజిస్ట్ లక్ష్మణ్

మూసాపేట, డిసెంబర్ 20 : చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం అడ్డా కుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థు లకు ప్రేరణా తరగతులను నిర్వహించారు. కార్యక్రమానికి సైకాలజిస్ట్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సూచనలు, సల హాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలన్నారు. ఆహార నియ మాలు, నిద్రను వదులుకోకుండా ప్రణాళికా బద్ధంగా చదవాలని సూచించారు. తల్లిదం డ్రుల శ్రమను గుర్తించాలని తెలిపారు. అనం తరం జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ మాట్లాడుతూ రానున్న 90రోజులు విద్యా ర్థులు ఖచ్చితమైన ప్రణాళికను తయారు చేసు కొని పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. ఇందుకు ఉపాధ్యాయులు సైతం సహకరించా లని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోతి, క్లస్టర్ నోడలాఫీసర్ కురుమూర్తి, ఫయాజొద్దీన్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

22 నుంచి సదరం క్యాంపులు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 20: పట్ట ణంలోని జిల్లా దవాఖానలో ఈనెల 27, 30 తేదీల్లో సదరం శిబిరం నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో బుధవారం ప్రకటనలో తెలి పారు. మానసిక వికలత్వం, చెవుడు, కంటి పరీక్షలు నిర్వహించే వైద్యులు పేట దవాఖా నలో అందుబాటులో లేనందున మహబూ బ్‌నగర్‌లోని జిల్లా దవాఖానలో 22న(మా నసిక వికలత్వం), 27న(చెవుడు) 28న(కంటి), 29న(మానసిక వికలత్వం) సదరం శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21న మీసేవలో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు.

8మంది డీటీలు, 10మంది ఆర్‌ఐల బదిలీ

మహబూబ్‌నగర్, డిసెంబర్ 20 : జిల్లా వ్యాప్తంగా 8మంది డిప్యూటీ తాసీల్దార్లు, 10మంది ఆర్‌ఐలను బదిలీ చేస్తూ కలెక్టర్ రవినాయక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ ఉత్తర్వులను ఇప్పటికే సంబం ధిత అధికారులకు చేరినట్లు కలెక్టరేట్ కార్యా లయ అధికారులు పేర్కొన్నారు.

ఓటరు జాబితానుస వరించాలి: కలెక్టర్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 20 : ఓటరు జాబితా సవరణలో భాగంగా నవంబర్ ఒక టవ తేదీ నుంచి 10వరకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించా లని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా కలెక్టర్ రవినాయక్‌తో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబం ధించి ఇప్పటి నుంచే ప్రక్రియను పూర్తిస్థా యిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. పార్ల మెంట్ ఎన్నికలకు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికను తయారు చేయాలని చెప్పారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవలను ఓపీవోలుగా వినియోగిం చుకునేందుకు డేటాను సేకరించాలని పేర్కొ న్నారు. ఇప్పటి నుంచే వీడియో సర్వేలెన్స్ బృందాల గుర్తింపు, సెగ్మెంట్ల వారీగా సహాయ వ్యయ పరిశీలకుల నియామకం చేపట్టాలన్నారు. అనంతరం కలెక్టర్ రవినా యక్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో 1,889, జడ్చర్ల 1,789, దేవరకద్రలో 1,000 ఫారాలు పెండింగ్‌లో ఉన్నాయని, పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం 2024-25 సంవత్సరానికి సంబంధించి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను కలెక్టర్ ఆవిష్క రించారు. సమావేశంలో స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అద నపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో అనిల్‌కు మార్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్యోతి తదితరులు ఉన్నారు.

భూవివాదంలో పరస్పర దాడులు

జడ్చర్ల టౌన్, డిసెంబర్ 20 : భూవివాదంలో ఇరువర్గాలు పరస్పర దాడులు చేసుకున్న ఘటన బుధ వారం జడ్చర్ల మండలం బూరెడ్డిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకున్నది. మండలంలోని బూరెడ్డిపల్లి శివారులో భూమి విషయంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న వివాదంతో ఒక్కసారిగా కర్ర లతో దాడులకు పాల్పడ్డారు. పరస్ప రదాడుల్లో పలువురికి తీవ్రగాయాల య్యాయి. ఈ విషయంపై ఎస్సై చంద్ర మోహన్‌ను వివరణ కోరగా, తమకె లాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Mohammed Anwar Ali S/o Late Mohammed Moulana, aged 65 years, Occ: Rtd. Employee, R/o H.No.1-8-142/1, TD Gutta, Mahabub nagar Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY :
Residential house No.1-8-142/1, an extent of 300 Sq.Yards, Mangalore tile roof plinth area 388 Sq.ft., situated within the limits of T.D. Gutta, Mahabubnagar
Bounded by: East: Sheri, **West:** Common wall, house of Mohammed Jahangeer No.1-8-142, **North:** 5.6 ft. lane, and open place of others, **South:** Sheri, house No.1-8-140/5 and House No.1-8-140/3 of Mahaboob Ali

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Ranipet Village కి చెందిన Md.Mahamood S/o Mohammed Ibrahim, aged 45 years, Occ: Agriculture R/o Ranipet Village, Midjil Mandal, Mahabubnagar Dist.- **Applicant / Borrower/Property holder** Khaja Begum W/o Md. Mahmood, aged 40 years, Occ: House wife, R/o Ranipet Village, Midjil Mandal, Mahabubnagar Dist. **Co-Applicant** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY :
Residential house No.C-136/2 open plot No.17 an extent of 400 Sq.years, in Sy.No.736/A situated within the limits of Chilver Village, Midjil Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: Plot No.18, **West:** Plot No.16, **North:** Road leading from Kalwakurthy of Jad-cherla, **South:** Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

వాలీబాల్ పోటీలకు పీయూ విద్యార్థులు

పాలమూరు, డిసెంబర్ 20 : సౌత్‌జోన్ ఇంటర్ యూని వర్సిటీ ఆలిండియా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలకు పీయూ వాలీబాల్ పురుషుల జట్టు బుధవారం బయలు దేరి వెళ్లారు. యూటీయూ చెల్లావిలో ఈనెల 22వ తేదీ నుంచి 25వరకు జరగనున్న టోర్నమెంట్‌లో పాల్గొను న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజా మంగతాయారు ట్రాక్ సూట్, టీం యూనిఫామ్స్ అందజేశారు. కార్యక్రమంలో ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డి, పీడీ డా.శ్రీనివాసులు, బాల రాజు, సుచేతన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతోఉ పకులపతిల క్ష్మీకాంత్‌రాథోడ్,రి జిస్ట్రార్ గిరిజామ ంగతాయారు

ఆలస్యంగా ఇసుక సరఫరా

నారాయణపేట టౌన్, డిసెంబర్ 20: ఆన్ లైన్‌లో ఇసుక బుక్ చేసుకున్న వారికి మూడు రోజులు ఆలస్యంగా ఇసుక సరఫరా జరగు తుందని కలెక్టర్ శ్రీహర్ష బుధవారం ప్రకట నలో తెలిపారు. మక్తల్‌లో పడమటి ఆంజనే యస్వామి జాతర ఉత్సవాలు జరుగుతున్న కారణంగా ఇసుక సరఫరా మూడు రోజులు ఆలస్యం అవుతుందన్నారు. ఇసుక బుక్ చేసుకున్న కస్టమర్లు గుర్తించాలన్నారు.

బాల్య వివాహం అడ్డగింత

నవాబ్‌పేట, డిసెంబర్ 20 : మండలం లోని యన్మన్‌గండ్లకు చెందిన 17ఏండ్ల బాలి కకు కుటుంబ సభ్యులు వివాహం చేసేం దుకు సిద్ధపడగా బుధవారం రెవెన్యూ, ఐసీ డీఎస్ అధికారులు అడ్డుకున్నారు. గుర్తు తెలి యని వ్యక్తులు ఇచ్చిన సమాచారంతో ఆర్‌ఐ గోవర్ధన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజరా జేశ్వరి, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని పెళ్లి కూతురును జిల్లా కేంద్రంలోని స్టేట్ హోమ్‌కు తరలించారు. అమ్మాయికి, తల్లిదం డ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

నిరుపేదకు గృహ నిర్మాణం

నవాబ్‌పేట, డిసెంబర్ 20 : మండలం లోని కారుకొండ గ్రామానికి చెందిన యువ నాయకుడు భూపాల్‌రెడ్డి తన ఉదార స్వభా వాన్ని చాటుకున్నారు. అదే గ్రామానికి చెందిన రామస్వామికి నివసించేందుకు ఇల్లు లేకపోవడంతో భూపాల్‌రెడ్డి రూ.4లక్షలు వెచ్చించి ఇల్లు నిర్మించి బుధవారం గృహ ప్రవేశం చేయించారు. ఈసందర్భంగా భూపాల్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రవీందర్, సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

మౌనిక

రాజాపూర్, డిసెంబర్ 20 : హనుమకొండ జిల్లాలో 23వ తేదీ నుంచి 25 వరకు నిర్వహించనున్న 67వ రాష్ట్రస్థాయి స్కూల్‌గే మ్స్‌కు మండల కేంద్రంలోని ప్రభు త్వ పాఠశాలలో పదో తరగతి చదివే మౌనిక అండర్-17 విభాగంలో కబ డ్డీ జట్టుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం అనం ద్‌కుమార్ బుధవారం ప్రకటనలో తెలి పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కబడ్డీ జట్టులో ఈ విద్యార్థిని ఆడను న్నట్లు తెలిపారు. మౌనికతోపాటు పీడీ వడెన్నను ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసీ చైర్మన్ అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC మెమో పోయినది
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా మూడావత్ స్నేహ S/o క్రాంతికుమార్ R/o అంకిరోనిపల్లి గ్రామం, అచ్చంపేట మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా తేది:17-12-2023 నాడు హైదరాబాద్ నుండి అచ్చంపేటకు RTC బస్సులో ప్రయాణం చేయు క్రమంలో నా యొక్క ఒరిజినల్ SSC మెమో పోయినది. ఎవరికైన దొరికితే సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు.
Cell: 7601056816

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

బోధనా పద్ధతులు పాటించాలి

భూత్పూర్, డిసెంబర్ 20 : శిక్షణా తరగతుల్లో చెప్పిన పద్ధతులను తప్పకుం డా పాటించాలని క్లస్టర్ నోడలాఫీర్ సంగీ త అన్నారు. బుధవారం ఆమె మున్సిపా లిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సామర్థ్యాలను పరిశీలించారు.

CITATION
IN THE COURT OF HON'BLE II ADDL. SR. CIVIL JUDGE AT : RAICHUR
O.S. No. 168/2018
Sridhar and Others V/S Suryaprakash & Others
To
Deft.No.3(a):
Rahul S/o Late Dhananjaya Musti, Aged about 23 Years, Occ: Private Employee, R/o H.No. 1-6-661/F Subash Nagar, Mahaboob Nagar, Tq & Dist. Mahaboob Nagar, State, Telangana
Deft.No.3(b):
Nikhil S/o Late Dhananjaya Musti, Aged about 20 Years, Occ: Student, R/o H.No. 1-6-661/F Subash Nagar, Mahaboob Nagar, Tq & Dist. Mahaboob Nagar, State Telangana.
Take notice that the above named plaintiffs have brought the suit for a decree of partition and separate possession by metes and bounds in respect of plaint schedule landed property against you and other defts., and you are made as party to above suit by filing application in the above case. Therefore you are hereby requested to appear before this court on 22-01-24 at 10-30 a.m., either personally or through advocate and file written statement and objections if any. Failing which the matter will be decided on merit by placing you are ex-parte.
Given under my hand and the seal of the court
//By order of the Court//
Sd/- Basangowda Koppar
Advocate for plaintiffs

అన్నిరంగాల్లో రాణించాలి

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 20 : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని రిషి జూనియర్ కళాశాల సలహాదారుడు వెంకటయ్య అన్నారు. కొత్తగూడెంలో ఈనెల 23నుంచి 26 వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ క్రికెట్ టోర్నీలో పాల్గొనే జిల్లా జట్టుకు కళాశాల విద్యార్థిని ఫిర్దోస్‌తస్మీమ్ ఎంపిక వడంతో బుధవారం కళాశాలలో ఆమెను సన్మానించా రు. కార్యక్రమంలో డీన్ భూపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాఘ వేందర్‌రావు, మహ్మద్ రియాజుద్దీన్ పాల్గొన్నారు.

బీరువాలు, ప్లేట్లు అందజేత

దామరగిద్ద, డిసెంబర్ 20: మండలంలోని జెడ్పీహె చ్‌ఎస్‌కు 12 బీరువాలు 200భోజనం ప్లేట్లను పూర్వ విద్యార్థులు బుధవారం అందజేశారు. అదే పాఠశా లలో 2009-10 సంవత్సరంలో చదివిన వారు దాదాపు రూ.25వేలు వెచ్చించినట్లు తెలిపారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, పూర్వ విద్యార్థులు కోట్రిక్ హరీశ్, రాజేశ్వర్, దస్తగిర్, రఘు పాల్, సురాపురం శాంతు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రషర్ మిషన్‌తో రైతులకు నష్టం

నవాబ్‌పేట, డిసెంబర్ 20: మండలంలోని చౌడూర్ శివారులో ఇటీవల ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్ పనులను వెంటనే నిలిపివేయాలని గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు బుధవారం తాసీ ల్దార్ మల్లికార్జునరావుకు వినతిపత్రం అందజేశారు. క్రషర్ ఏర్పాటుకు అనుమతులు లేవని, చుట్టుపక్కల రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలి పారు. క్రషర్ నుంచి వచ్చే కాలుష్యానికి రైతులు పొలాలు వదిలి వెళ్లే పరిస్థితులు దాపురించాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, రైతులు అమరేశ్, భీమయ్య, బాలరాజు, ఆంజనే యులు, శేఖర్, గోపాల్, శ్రీను ఉన్నారు.

సెల్‌టవర్ ఏర్పాటుపై అభ్యంతరం

కాలనీవాసులతో మాట్లాడుతున్నపో లీసులు

జడ్చర్ల టౌన్, డిసెంబర్ 20 : మున్సిపా లిటీ పరిధిలోని విద్యానగర్‌కాలనీలో ఓ ఇంటిపై సెల్‌టవర్ ఏర్పాటుపై కాలనీవా సులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యానగ ర్‌కాలనీలో నివాసముంటున్న రామకృష్ణ అనే వ్యక్తి తన ఇంటిపై సెల్‌టవర్ ఏర్పాటు చేస్తుండగా చుట్టుపక్కల కాలనీవాసులు అడ్డు కున్నారు. సెల్‌టవర్ ఏర్పాటు చేస్తే ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని కాలనీవా సులు ఆందోళన వ్యక్తంచేశారు. వార్డు కౌన్సి లర్ ప్రశాంత్‌రెడ్డి కాలనీవాసులకు మద్దతు తెలుపుతూ సెల్‌టవర్ ఏర్పాటును అడ్డుకు న్నారు. ఇంటి పైకప్పుపై టవర్ ఏర్పాటు కోసం హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, ఇంటి యజమాని రామకృష్ణ తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా టవర్ పనులను అడ్డుకుం టున్నారని తెలిపారు. ఈ క్రమంలో కొద్దిసేపు కాలనీవాసులకు, ఇంటి యాజమానికి వాగ్వి వాదం చోటుచేసుకున్నది. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని కాలనీవాసులతో మాట్లాడారు. ఈ విష యంపై ఎస్సై చంద్రమోహన్‌ను వివరణ కోరగా, టవర్ ఏర్పాటు విషయంలో ఇంటి యాజమాని హైకోర్టుకెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నా డని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకో లేమని తెలిపారు.

ఇండియన్ ఎకానమీపై అవగాహన సదస్సు

పాలమూరు, డిసెంబర్ 20 : పాల మూరు విశ్వవిద్యాలయంలో బుధ వారం ఎకనామిక్స్ విభాగం ఆధ్వ ర్యంలో పీజీ విద్యార్థులకు ఇండియన్ ఎకనామిక్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకి రణ్, గెస్ట్‌లెక్చరర్‌గా శివకుమార్ హాజరై ఇండియన్ ఎకనామిపై విద్యా ర్థులకు వివరించారు. కార్యక్రమంలో జమ్మికార్జున్, శివలింగం పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి అందజేత

మక్తల్ టౌన్, డిసెంబర్ 20: మక్తల్ మండలంలోని దాసరిదొడ్డి యూపీ ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా కిట్టు అందించామని పంచాయతీ సెక్ర టరీ శారద తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ యువకుల్లో క్రీడా నైపుణ్యా న్ని వెలికి తీసేందుకు క్రీడా కిట్లు పంపిణీ చేయడంలో భాగంగా గ్రామంలోని పాఠశాలలోని విద్యార్థు లకు స్పోర్ట్స్ స్కిట్‌లోని క్రీడా సామ గ్రిని అందించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో రవీందర్ రెడ్డి, మహేశ్వరి, విధుర్‌కుమార్, మారుతి, రామ్ కిరణ్, వరుణ్‌కుమార్ ఉన్నారు.